TELANGANA RISING
CURE - PURE - RARE

# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

జూన్ 2026


Vol. VIII, Issue 32





## T-SAT THIS WEEK




















టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్లీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
JUNE 2026
Vol. VIII, Issue 32
http:softnet.telangana.gov.in

# ఇ-మ్యాగజైన్



చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల దుర్వినియోగం ఒక సంక్లిష్టమైన సామాజిక-ఆర్థిక సమస్య. ముఖ్యంగా డ్రగ్స్ అక్రమ రవాణా మన సమాజంలో ఓ తీవ్ర పరిణామం. వ్యక్తి నేరం, హింసల మధ్య సంబంధాలు, ప్రవర్తనా మార్పులపై ప్రభావం చూపిస్తుంది. రోడ్డు ప్రమాదాలు, గాయాలు, అకాల మరణాలు, ఆల్కహాల్ సిండ్రోమ్ వంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయి. అత్యంత హాని కలిగించే ఈ పరిస్థితులను అధిగమించాలంటే సమాజ ఆరోగ్యానికి, మానవతా సంక్షోభాల నివారణకు, మాదకద్రవ్యాల సవాళ్లను పరిష్కరించడానికి సమగ్ర విధానం అవసరం. అందుకే ఐక్యరాజ్యసమితి ప్రతీ సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. సామాజిక భాగస్వామ్యంతో సమస్య పరిధిని అంచనా వేసి నివారణ, చికిత్స, పునరావాసాలను కల్పిస్తున్నది. నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ, మాదకద్రవ్యాల బానిసల జీవనోపాధి మద్దతు కోసం కార్యాచరణను రూపొందిస్తున్నది. 2026 లో "ప్రపంచ మాదక ద్రవ్యాల సమస్య: కొనసాగుతున్న సమస్యలు, కొత్త సవాళ్ళు, వినూత్న ప్రతిస్పందనలు" అనే ఇతివృత్తంతో సభ్య దేశాలు, ఐక్యరాజ్యసమతి వ్యవస్థ, పౌర సమాజం, ఇతర భాగస్వాములను ఒకచోట చేర్చి సమస్యను అరికట్టడానికి సన్నాహాలు చేస్తున్నది. మనం కూడా మనవంతు సహాయం చేద్దాం!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*

- పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావాలి: డా. మురారి
- డ్రగ్ ఫ్రీ ఇండియా ప్రచారంలో అందరూ పాల్గొనాలి: డా. యశ్వంత్
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: టి-సాట్ పాఠాలు
- ఆర్ఆర్బీ లోకో పైలట్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు
- కరంట్ అఫైర్స్: 2026, మే నెలకు సంబంధించిన జాతీయ అంశాలు
- ఔత్సాహిక అభ్యర్థుల కోసం ఉద్యోగాలు, ప్రవేశాల సమాచారం
- మనోమిత్ర: జన్ జి ఎందుకు ఎక్కువగా ఆందోళనకు గురవుతోంది?
- రైతుమిత్ర: వానాకాలంలో ఆముదం సాగు – యాజమాన్యం
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీలు చెబుతున్న విశేషాలు
- వచ్చే వారం టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న కార్యక్రమాలు

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావాలి: డా. మురారి



తెలంగాణ ప్రజారోగ్యం అండ్ కుటుంబ సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో పల్స్ పోలియో పై టి-సాట్ వేదికగా అవగాహన కార్యక్రమం ప్రసారమైంది. ఆ సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన తెలంగాణ పర్యవేక్షణ వైద్యాధికారి డా. మురారి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జూన్ 28న ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పల్స్ పోలియో రెండు చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆ రోజున రాలేని పిల్లలకు జూన్ 29, 30న అంగన్వాడి, ఆశా వర్కర్లు ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని వివరించారు. అలాగే పోలియో చుక్కలు వేసేటప్పుడు సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి అధికారి డా. వై. జ్యోత్స్న మాట్లాడుతూ పల్స్ పోలియో పోర్టల్ టీకా వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూపర్వైజర్లను కోరారు. అందుకోసం జిల్లాలకు పంపిన ఫార్మేట్ ను అనుసరించాలని అన్నారు.

## CURENT AFFAIRS

పరీక్షల కోణంలో అవగాహన కల్పించేందుకు టి-సాట్ ప్రతీరోజూ కరంట్ అఫైర్స్ శీర్షికన జనరల్ నాలెడ్జ్, ప్రాంతీయ, జాతీయ,...

Continued on page 06

## RRB

సికింద్రాబాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్లలో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాల కోసం...

Continued on page 04

## GENREAL STUDIES

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పోటీ పరీక్షలకు సంసిద్ధులయే ఔత్సాహిక అభ్యర్థుల కోసం టి-సాట్ ప్రత్యేక అవగాహన...

Continued on Page 02

## MANOMITHRA

ఎవరైతే 1990 నుండి 2010 వరకు ఉన్న కాలంలో పుట్టారో వారిని జనరేషన్ జెడ్ అంటారని సైకాలజిస్ట్ ఎమ్. శ్రీవిద్య...

Continued on page 08

## RAITHUMITHRA

పారిశ్రామిక, వాణిజ్య విలువలు కలిగినది ఆముదం పంటని పాలెం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్టేషన్ సైంటిస్ట్ డా. కె....

Continued on page 09

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## డ్రగ్ ఫ్రీ ఇండియా ప్రచారంలో అందరూ పాల్గొనాలి: డా. యశ్వంత్




చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో చర్యలు తీసుకుంటుందని ఎన్‌సీబీ జోనల్ డైరక్టర్ డా. పి.ఎమ్. యశ్వంత్ అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా టి-సాట్ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యశ్వంత్ మాట్లాడుతూ విద్యా సంస్థలను లక్షంగా చేసుకుని డ్రగ్ సిండికేట్స్ మాదకద్రవ్యాలను వాణిజ్యం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యా సంస్థలలోని టీచర్స్, సిబ్బందికి డ్రగ్స్ అరికట్టడంపై శిక్షణ ఇస్తున్నామని, అందుకు ప్రభుత్వేతర, సామాజిక సంస్థల సహకారాన్ని తీసుకుంటున్నామని అన్నారు. డ్రగ్ ఫ్రీ ఇండియా ప్రచారంలో అందరూ పాల్గొనాలని అన్నారు. వ్యసన నివారణ నిపుణులు డా. కె. దేవికా రాణి మాట్లాడుతూ విద్యాసంస్థలు, టీచర్స్, స్టూడెంట్స్, తల్లిదండ్రుల సహకారంతో డ్రగ్స్ ను అరికట్టాలన్నారు. సైకాలజిస్ట్ ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటుపడిన వారికి కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 22

- దర్శకుడు, నిర్మాత, వ్యాపారవేత్త ఎల్.వి.ప్రసాద్ మరణం – 1994
- సుభాష్ చంద్రబోస్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించాడు – 1939
- విశాలాంధ్ర, తెలుగు దినపత్రిక ప్రారంభమైనది – 1952
- స్వాతంత్ర్య సమరయోధుడు అన్నే అంజయ్య మరణం – 1975
- ప్రముఖ భారత సినిమా నటుడు అమ్రీష్ పురి జననం - 1932

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: టి-సాట్ పాఠాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే పోటీ పరీక్షలకు సంసిద్ధులయే ఔత్సాహిక అభ్యర్థుల కోసం టి-సాట్ ప్రత్యేక అవగాహన తరగతులను రూపొందించి ప్రసారం చేస్తుంది. ఈ నేపథ్యంలో పోటీ పరీక్షలన్నింటికి సరిపోయేలా "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" శీర్షికన కార్యక్రమాలను ప్రసారం చేస్తూ అభ్యర్థులకు అండగా నిలుస్తున్నది టి-సాట్ నెట్వర్క్. ఈ వారం ఇండియన్ జాగ్రఫీ సబ్జెక్టుకు సంబంధించి భారతదేశ శీతోష్ణస్థితి, అడవులు, ప్రాజెక్ట్స్, సాయిల్స్ పార్శ్యంశాలపై నిపుణులు వివరించారు. కెమిస్ట్రీ సబ్జెక్టులో బేసిక్ కాన్సెప్ట్స్, ఆటమిక్ స్ట్రక్చర్, కెమికల్ బాండింగ్, జనరల్ ఇంగ్లీషులో టెన్సెస్ లో ప్రెజెంటెన్స్, పాస్టెన్స్, డైరెక్ట్ అండ్ ఇండైరెక్ట్ స్పీచ్, యాక్టివ్ వాయిస్ అండ్ పాసివ్ వాయిస్ అంశాలను బోధించారు. ఇండియా మిడీవల్ హిస్టరీలో రాష్ట్రకూటులు, నవీన చోళులు, ఇస్లాం-అరబ్-తురుష్కుల దండయాత్రలు వంటి అంశలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు.




"నువ్వు ఆచరించగలిగితేనే ఇతరులకు చెప్పు" – గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Indian Geography- Indian Climate (భారతదేశ శీతోష్ణస్థితి) (Part-2) \|\| GS for ALL \|\| T-SAT |
| General Science - Science & Technology-Space Sector (అంతరిక్ష రంగం)(P-8) \|General Studies for All CE |
| General English - Modal Verbs - Shall, Should, Will, Would, Can And Could \| GS For All \| T-SAT |
| Indian History - Badami Chalukyas - Pallavas (Part-2) \| General Studies For All Competitive Exams |
| Indian Geography- Indian Climate (భారతదేశ శీతోష్ణస్థితి) (Part-3) \|\| General Studies for All CE |
| General Science - Chemistry - Basic Concepts (ప్రాథమిక భావనలు) \|GS for All CE |
| General English - Tenses - Present Tense \| General Studies For All Competitive Exams \| T-SAT |
| Indian History (Medieval) - Rashtrakootulu \| General Studies For All Competitive Exams \| T-SAT |
| Indian Geography - Forest (అడవులు)(Part-1) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| General Science - Chemistry - Types of Chemical Reactions (రసాయన చర్యలు - రకాలు) \|GS for All CE |
| General English - Tenses - Past Tense \| General Studies For All Competitive Exams \| T-SAT |
| Indian History (Medieval India) - Naveena Cholulu (Part-1) \| General Studies For All CE \| T-SAT |
| Indian Geography - Forest (అడవులు) (Part-2) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian History (Medieval India) - Naveena Cholulu (Part-2) \| General Studies For All CE \| T-SAT |
| General Science - Chemistry - Atomic Structure (పరమాణు నిర్మాణం) (Part-1) \| GS for All CE \| T-SAT |
| General English - Tenses - Future Tense \| General Studies For All Competitive Exams \| T-SAT |
| General Science - Chemistry - Atomic Structure (పరమాణు నిర్మాణం) (Part-2) \| GS for All CE \| T-SAT |
| Indian Geography - Forest (అడవులు) (Part-3) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| General English - Direct and Indirect Speech (Part-1) \| General Studies for All Competitive Exams |
| Indian History (Medieval) - ఇస్లాం-అరబ్-తురుష్క దండయాత్రలు (పార్ట్-1) \| General Studies for All CE |
| Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-1) \|\| General Studies for All Competitive Exams |
| General Science - Chemistry - Chemical Bonding (రసాయన బంధం) (Part-1) \| GS for All CE \| T-SAT |
| General English - Direct and Indirect Speech (Part-2) \| General Studies for All Competitive Exams |
| Indian History (Medieval) - ఇస్లాం-అరబ్-తురుష్క దండయాత్రలు (పార్ట్-2) \| General Studies for All CE |
| Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-2) \|\| General Studies for All Competitive Exams |
| General Science - Chemistry - Chemical Bonding (రసాయన బంధం) (Part-2) \| GS for All CE \| T-SAT |
| General English - Active And Passive Voice (Part-1) \| General Studies For All Competitive Exams |
| Indian History (Medieval India)-Delhi Sultanulu - Banisa Vamsham (P-1) \| General Studies for All CE |

ఉన్నత వ్యక్తిత్వం ఉంటే, శత్రువు కూడా నిన్ను చూసి తలదించుకుంటాడు - ఐన్‌స్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# చరిత్రలో ఈ రోజు జూన్ 23

- అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం
- అంతర్జాతీయ వితంతువు దినం
- భారతదేశానికి చెందిన చర్మ సాంకేతిక శాస్త్రవేత్త వై.నాయుడమ్మ కనిష్క విమాన ప్రమాదంలో మరణం – 1985
- సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణం – 1980
- జనసంఘ్ పార్టీ స్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ లో చెరసాలలో మరణం – 1953
- ఐక్యరాజ్యసమితి ప్రజా సేవా దినోత్సవం
- తెలుగు కవి దివాకర్ల వెంకటావధాని జయంతి – 1911
- ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు పుట్టినరోజు – 1935
- మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్ పుట్టినరోజు - 1953

## ఆర్ఆర్‌బీ లోకో పైలట్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు



సికింద్రాబాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్లలో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకుని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో జ్యామెట్రీ, హైట్స్ అండ్ డిస్టేన్సెస్, మెన్సురేషన్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. రీజనింగ్ లో భాగంగా కోడింగ్ అండ్ డీకోడింగ్, డైరెక్షన్స్, నంబర్ సిరీస్, అనాలజీ, నాన్ వెర్బల్ లెటర్ అండ్ రిపీటెడ్ లెటర్ సిరీస్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

ఆశావాది ఆపదలోనూ అవకాశాన్ని వెతుక్కుంటాడు - అబ్రహం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## RRB - ALP


| |
|---|
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Geometry (రేఖా గణితం) (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : Coding and Decoding \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Geometry (రేఖా గణితం) (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : Directions \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Geometry (రేఖా గణితం) (Part-5) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : Number Series \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Time And Distance (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : Analogy \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Mensuration (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : Non Verbal (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Mensuration (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : Letter & Repeated Letter Series \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Mensuration (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning: Dice & Venn Diagrams \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు జూన్ 24

- జూలియా గిల్లార్డ్ ఆస్ట్రేలియా యొక్క మొదటి మహిళా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు – 2010
- భారత తంతి తపాళా శాఖవారు టెలెక్స్ సేవలను ప్రారంభించారు – 1963
- భారత మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి మరణం – 1980
- తెలుగు నటి విజయశాంతి పుట్టినరోజు – 1966
- తెలుగు సినీ నటుడు, రాజకీయ నాయకుడు మురళీ మోహన్ పుట్టినరోజు - 1940


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## కరంట్ అఫైర్స్: మే 2026 జాతీయ అంశాలు




పరీక్షల కోణంలో అవగాహన కల్పించేందుకు టి-సాట్ ప్రతీరోజూ కరంట్ అఫైర్స్ శీర్షికన జనరల్ నాలెడ్జ్, ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ అంశాలను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ వారం మే నెలకు సంబంధించిన జాతీయ అంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. ఇందులో సమాచార హక్కు చట్టం, న్యూ డిల్లీలో ప్రారంభించిన నేషనల్ ఏఐ డాక్టర్స్ మిషన్, ఇండియా అండ్ నెదర్లాండ్స్ కాల్పాసర్ ప్రాజెక్ట్ ఒప్పందం గురించిన విశేషాలు వివరించారు. ఇటీవల జరిగిన తమిళనాడు ఎన్నికలలో హంగ్ ఏర్పడిందని, ఏ ఆర్టికల్స్ ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చో వివరించారు. ఇండియా మత్స్యసంపద ఎగుమతిని 2031 నాటికి 30 బిలియన్ డాలర్లు చేయాలనే లక్ష్యం పెట్టుకుందని, వార్తల్లో నిలచిన ఉత్తరప్రదేశ ఎలెక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ మొదలైన విషయాలతో పాటు మరికొన్ని వివరించారు.

# ఔత్సాహిక అభ్యర్థుల కోసం ఉద్యోగాలు, ప్రవేశాల సమాచారం

## ఉద్యోగాలు :

- భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ లో ఆపరేటర్(నాన్ ఎగ్జిక్యూటివ్) పోస్టులు
- న్యూఢిల్లీ – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సైంటిస్ట్, సైంటిస్ట్ (సి.ఆర్.యు) పోస్టులు
- న్యూఢిల్లీ – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో నాన్ ఫ్యాకల్టీ (గ్రూప్-బి, సి) పోస్టులు
- మహారాష్ట్ర డి.ఆర్.డి.ఓ – హై ఎనర్జీ మెటీరియల్ రిసెర్చ్ ల్యాబొరేటరీలో ఇంటర్న్ షిప్ పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రొబేషనరీ ఆఫీసర్(పీవో) పోస్టులు
- బెంగళూరు ఇస్రో – యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ లో జూనియర్ రిసెర్చ్ ఫెలో పోస్టులు
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు
- ముంబై – టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ లో సైంటిఫిక్ ఆఫీసర్, జూనియర్ ఇంజినీర్, సైంటిఫిక్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- బెంగళూరు – భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులు
- చెన్నై –ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ లో జూనియర్ టెక్నీషియన్, జూనియర్ మేనేజర్ పోస్టులు
- ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో అసోసియేట్ ఇంజినీర్ పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లు

## ఉద్యోగాలు :

- బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో చీఫ్ ఎకనమిస్ట్, చీఫ్ మేనేజర్, సీనియర్ మేనేజర్ పోస్టులు
- రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్, ఆఫీసర్, సీనియర్ ఇంజినీర్ తదితర పోస్టులు
- న్యూఢిల్లీ – సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యూనానీ మెడిసిన్ లో గ్రూప్ ఎ, బి, సి  పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్ తదితర పోస్టులు

## ప్రవేశాలు:

- తిరుపతి – శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

## చరిత్రలో ఈ రోజు జూన్ 25

- భారత్ తొలిసారిగా క్రికెట్ లో ప్రపంచ కప్ (ప్రుడెన్షియల్ వరల్డ్ కప్) ను గెలుచుకుంది – 1983
- భారతదేశంలో ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి ని ప్రకటించింది – 1975
- అమెరికాకు చెందిన ప్రముఖ సంగీత కళాకారుడు మైకల్ జాక్సన్ మరణం – 2009
- ప్రపంచ బ్యాంకు ఏర్పాటై, కార్యకలాపాలు మొదలు పెట్టింది – 1946
- భారత క్రికెట్ జట్టు మొట్టమొదటి అధికారిక క్రికెట్ టెస్టును లార్డ్స్ మైదానం లో ఆడింది – 1932
- ప్రత్యేక గుర్తింపు అథారిటీ (2009) కు చైర్‌పర్సన్‌గా నందన్ ఎం. నీలేకని వ్యవహరించనున్నారు – 2009
- సుచేతా కృపాలని (భారతదేశం యొక్క మొదటి మహిళా ముఖ్యమంత్రి) జన్మదినం – 1908
- భారత మాజీ ప్రధాని వీపీ సింగ్ జయంతి – 1931
- ప్రముఖ తెలుగు సినీ నటి శారద పుట్టినరోజు – 1945
- కొరియా యుద్ధం ప్రారంభమైంది - 1950

పొట్ట ఆకలి తీరేందుకు ఆహారం తింటే, మెదడు ఆకలి తీర్చేందుకు విషయాన్వేషణ చేయాలి" - అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## మనోమిత్ర: జన్ జి ఎందుకు ఎక్కువగా ఆందోళనకు గురవుతోంది?




ఎవరైతే 1990 నుండి 2010 వరకు ఉన్న కాలంలో పుట్టారో వారిని జనరేషన్ జెడ్ అంటారని సైకాలజిస్ట్ ఎమ్. శ్రీవిద్య పేర్కొన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో జన్ జి ఎందుకు ఎక్కువగా ఆందోళనకు గురవుతోంది? అనే అంశంపై సైకాలజిస్ట్ మాట్లాడుతూ జన్ జెడ్ వారు ఒత్తిడి మరియు ఆందోళనలకు గురవుతున్నారనే విషయం పరిశోధనలు వెల్లడించాయని, అది వాస్తవమని అన్నారు. మంచి విద్య, వికాసాభివృధి, సాధించాలనే తపన నేటి తరంలో ఉన్నా కూడా తల్లిదండ్రుల వ్యవహారశైలి, సామాజిక మాధ్యమాల ప్రభావం, చదువుల్లో ఒత్తిడి, ఇంకొకరితో పోలిక, మొబైల్ ఫోన్స్ వంటివి ఆందోళనలు పెరగడానికి కారణమని వివరించారు. నేటి తరం లక్ష్యాలను నిర్దేశం చేసుకోవాలని, మానసిక, భౌతిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల వికాసాభివృద్ధి కోసం తగిన సమయం కేటాయించాలని, వారిలో విలువలు పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు, సమాజం వారిని నిత్యం గమనిస్తూ మంచి దారిలోకి మళ్ళేలా కృషి చేయాలన్నారు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 26

- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
- వసంత పురుషోత్తం కాలే (సాహిత్యం) మరణం – 2001
- హింస బాధితులకు మద్దతుగా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దినోత్సవం
- ఐక్యరాజ్యసమితి చార్టర్ రోజు – 1945
- ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం స్థాపించబడింది – 2007
- వందేమాతర గీత రచయిత బంకించంద్ర ఛటర్జీ జననం – 1838
- ప్రపంచ శీతలీకరణ దినోత్సవం
- తెలుగు సినిమా నటుడు ఉదయ్ కిరణ్ జయంతి – 1980
- భారతీయ సాహితీకారుడు కోవెల సంపత్కుమారాచార్య జననం – 1933


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు జూన్ 27

- జాతీయ హెచ్ఐవి పరీక్ష దినం
- బోజ్జా తారకం కమ్యూనిస్ట్ నాయకుడి జయంతి – 1939
- సాహసోపేత భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా మరణం – 2008
- టీన్ మూర్తి హౌస్ నెహ్రూ మెమోరియల్ మ్యూజియంగా మారింది – 1964
- ఇంగ్లాండు లోని ఎన్‌ఫీల్డ్ నగరంలో మొట్టమొదటి ఏ.టి.ఎం యంత్రాన్ని ప్రవేశపెట్టారు – 1967
- తెలుగు రంగస్థల నటి సురభి ప్రభావతి పుట్టినరోజు - 1980

### రైతుమిత్ర: వానాకాలంలో ఆముదం సాగు – యాజమాన్యం



పారిశ్రామిక, వాణిజ్య విలువలు కలిగినది ఆముదం పంటని పాలెం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్టేషన్ సైంటిస్ట్ డా. కె. సాదయ్య అన్నారు. రైతుమిత్ర కార్యక్రమంలో వానాకాలం సాగుకు అనువైన ఆముదం రకాలు, యాజమాన్యం అనే అంశంపై సాదయ్య మాట్లాడుతూ ఆముదం నుండి ఉత్పత్తి అయిన నూనెను విమానయానం, ఇంధన తయారీ రంగాలతో పాటు లూబ్రికేషన్, వైద్యం కోసం వినియోగిస్తారని అన్నారు. తెలంగాణలో సరైన విత్తన రకాలు లేకపోవటం, చీడపీడల బెడద వలన, మార్కెట్ లో సరైన ధర పలకకపోవటంతో ఆముదం పంట దిగుబడి తగ్గిందని అన్నారు. చౌడు భూముల్లో, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో తప్పితే మిగతా అన్ని రకాల నేలల్లో ఆముదాన్ని సాగు చేయవచ్చని పేర్కొన్నారు. జీసీహెచ్ 4, ఐసీహెచ్ 66, ఐసీహెచ్ 5 విత్తన రకాలు మంచి దిగుబడి ఇస్తాయని చెబుతూ యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 28

- ప్రముఖ తెలుగు చిత్ర రచయిత మరియు నిర్మాత ముళ్ళపూడి వెంకటరమణ జననం – 1931
- భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు జన్మదినం – 1921
- బిల్ గేట్స్ మైక్రోసాఫ్ట్ నడుపుతున్న ఉద్యోగాన్ని వదిలివేసినాడు – 2008
- ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాలనోబిస్ మరణం (ప్రముఖ గణాంకవేత్త) – 1972
- భారతదేశానికి చెందిన ప్రముఖ షూటింగ్ క్రీడాకారుడు జస్పాల్ రాణా పుట్టినరోజు – 1976
- భారతీయ పౌరసత్వ చట్టము అమలులోకి వచ్చింది – 2005
- వికీమీడియా ఫౌండేషన్ స్థాపన - 2003


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ప్రత్యక్ష కార్యక్రమాలు

జూన్ 29th

Rythumithra

04:00PM – 05:00PM

జూలై 02nd

MANO MITHRA

04:00PM – 05:00PM

జూలై 03rd

Aarogya Mithra

04:00PM – 05:00PM

జూలై 04th

Vyavasayam

04:00PM – 05:00PM



"శాంతంగా ఉండే వారి మనసు స్వర్గంలాంటిది" - రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూన్ 30th<br>Horticulture 04:00PM – 05:00PM<br><br>జూలై 01st<br>Saagu Chattalu 04:00PM – 05:00PM<br><br>జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br><br>జూలై 01 నుంచి జూలై 05 వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>07:00AM – 07:30AM 07:30AM – 08:00AM<br><br>జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br><br>జూలై 05th<br>Spoorthy<br>11:00AM – 12:00PM | జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>RRB LOCO PILOT EXAMS<br>06:00 AM to 07:00 AM 07:00 AM to 08:00 AM<br><br>జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>SBI PO EXAMINATION<br>08:00AM – 09:00AM 09:00AM – 10:00AM<br><br>జూలై 05th<br>AAROGYAMITHRA<br>11:00AM - 12:00PM<br><br>జూలై 05th<br>MANOMITHRA 12:00PM – 01:00PM<br><br>జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>DR. BROAU<br>01:00PM – 02:00PM<br><br>జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>CURRENT AFFAIRS<br>02:30PM – 03:00PM |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM | జూలై 01 నుంచి జూలై 05 వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM |
| జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM | జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 06:00PM 08:00PM - 09:00PM |
| జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM | జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |
| జూన్ 29 నుంచి జూలై 05 వరకు SBI PO EXAMINATION<br>07:00PM – 08:00PM 08:00PM – 09:00PM | జూన్ 29th<br>Spoorthy<br>05:00PM – 06:00PM |
| జూన్ 29 నుంచి జూలై 05 వరకు<br>RRB LOCO PILOT EXAMS<br>09:00PM – 10:00PM 10:00PM – 11:00PM | |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe
https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook
https://www.facebook.com/tsatnetwork
Follow us on X
https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET